**జీవితం..!**

మనం బతికుండగా ఇతరులను
ఏడిపిస్తే మనం పోయిన తర్వాత వాళ్లు
నవ్వుకుంటారు.
మనం బతికున్నప్పుడు నలుగురిని
నవ్విస్తే మనం పోతే వారంతా
బాధపడతారు..
బతికినన్నాళ్లు నలుగురుని
నవ్విస్తూ నవ్వుతూ బతికేయడమే
జీవితంలోని మాధుర్యం..!

netisudiksha.online

# నేటి సుదీక్ష

సమాజానికి సరైన దృక్పథం

SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333

హనుమకొండ సంపుటి 01 సంచిక 67 బుధవారం ,జూలై 29, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

### ఆఫ్‌లైన్‌లో పరీక్షల నిర్వహణ వల్ల

## సమస్యలు ఎక్కువ వస్తున్నాయి



**న్యూ ఢిల్లీ :** దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,, ఆఫ్‌లైన్‌లో పరీక్షల నిర్వహణ వల్ల సమస్యలు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్? చేశారు. విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం చేస్తోందని, యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోందని ఆరోపించారు. విద్య, వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు.గ్లోబరీనా వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి : కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో ప్రక్షాళనపై ఆలోచిస్తామని సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామని, రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించామని గుర్తు చేశారు. విద్యార్థులకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తోందని, గ్లోబరీనా వంటి సంస్థలు నాడు తెలంగాణలో అక్రమాలకు పాల్పడ్డాయని, నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల సీబీఎస్ఈకి విస్తరించారని, గ్లోబరీనా వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్య ఉండదు : కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో చట్టాలు రూపొందిస్తామని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కొట్టేయాలని చూసిన సంస్థలపై విచారణ జరుగుతోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బకాయి పెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ. 8 వేల కోట్లు భారంగా మారిందని అన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ తాము ఇవ్వట్లేదనే భ్రమలు కల్పించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్య పదేపదే ప్రశ్నిస్తున్నారని తెలిపారు.ఏపీలో రూ. 10 వేల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆర్.కృష్ణయ్య ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీ రాష్ట్రంలో బకాయిలపై మాట్లాడరని సీఎం తెలిపారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది.. అక్కడ బకాయిలపై మాట్లాడాలని, ఏపీలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాక తెలంగాణ గురించి మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ఏ ఏడాదికి సంబంధించిన బకాయిలు అదే ఏడాది చెల్లిస్తామని, ఏటా ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించేందుకు ప్రణాళికలు రచించామని, భవిష్యత్తులో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్య తెలంగాణలో ఉండదని స్పష్టం చేశారు.విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం. యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోంది. విద్య వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయి.

### విద్యార్థులు ఏమైనా

## ఉగ్రవాదులా?



**న్యూ ఢిల్లీ :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. విద్యా ర్థులను పోలీసులు లాఠీలతో కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించా రని, ముఖ్య ంగా బాలికల వస్త్రాలు లాగి, అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపి ంచారు. జరిగిన అక్రమాలపై పోరాడుతున్న యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయో గించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా? అని మోదీ సర్కార్?ను లోక్‌సభలో నిలదీశారు.విద్యార్థు లపై టియ ర్ గ్యాస్, లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు ప్రయో గించాల్సిన అవసరం ఏమొచ్చింది? యువ తులను అవమానిస్తూ, వారి బట్టలు చించి, దారుణంగా కొట్టించాల్సిన అవసరం ఏము ంది? దేశ యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయోగించాల్సిన ఏమొచ్చింది?

### పోలీసుల తీరుపై

## సీజేఐ ఆగ్రహం.



**న్యూ ఢిల్లీ :** జూలై 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ నిరసనకారులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్, బలప్రయోగంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతియుత నిరసనలను అణచివేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులను తేల్చేందుకు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పోలీసులు చేసిన దాడిలో ఓ యువకుడు కంటిచూపు కోల్పోయాడని, ఒక యువతి ఐసీయూలో చేరిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిరసనకారులపై మేకులు ఉన్న లాఠీలు, ఎలక్ట్రిక్ బ్యాటన్లు ఇంకా పెల్లెట్ గన్లను వాడటంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. సాధారణ దుస్తుల్లో ఉన్నవారు కూడా ఆందోళనకారులపై దాడులకు పాల్పడ్డారని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తంచేసే హక్కు అందరికీ ఉందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. ఆందోళనలను నియంత్రించే సమయంలో పోలీసులు పరిమితులు దాటకూడదని, గతంలో కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తుంగలో తొక్కారని వ్యాఖ్యానించింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టియర్ గ్యాస్, లాఠీచార్జ్ వాడకంపై కొత్త పోలీసు ప్రోటోకాల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది.

### ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

## 'రైతునేస్తం' కీలక పాత్ర:



**హైదరాబాద్, జులై 28**

రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు అన్నారు. (మంగళవారం) రైతు నేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాల యం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు – శాస్త్రవేత్త – అధికారుల అనుస ంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకు ందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయో జనం చేకూరినట్లు వెల్లడించారు.ప్రతి మంగళ వారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తల సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్య క్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందని ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

### హైడ్రా అధికారిగా ఎవరిని నియమించాలనే

## విచక్షణ ప్రభుత్వానికి ఉంది



**న్యూఢిల్లీ, జులై 28:** హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విలే కర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరు కోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమిం చింది పేదలా? పెద్దలా? అని వి పక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దల దా? అని వారిని నిలదీశారు.హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభి వర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు.

### అంతర్జాతీయ సంస్థలతో

## ఏపీ ప్రభుత్వం ఒప్పందం.



**అమరావతి, జులై 28:**

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో ముఖ్యమైన అడుగు పడింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ మరియు క్యూర్ ఏఐ సంస్థలతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పం దాలు కుదు ర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షం లో ఈ ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా అమరావతిలో దేశంలోనే తొలి సారిగా 'ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకా లజీ' విధానాన్ని అందుబాటులోకి తీసుకు రానున్నారు. 1. అమరావతిలో అధునాతన క్యాన్సర్ పరీక్షల కేంద్రంఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు మరియు రొమ్ము క్యాన్సర్ బాధితులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు చేస్తారు.దీనివల్ల క్యాన్సర్ వ్యాధిని ముందే గుర్తించి, రోగులకు మరింత వేగంగా, కచ్చితమైన వైద్యం అందించడానికి వీలవుతుంది. 2. అందరికీ తక్కువ ధరలోనే నాణ్యమైన వైద్యంఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆయన సూచించారు.ఈ భాగస్వామ్యంతో ఏపీ హెల్త్‌కేర్ -- రీసెర్చ్ రంగాలు సరికొత్త ఎత్తుకు ఎదుగుతాయని నిపుణులు విశ్వసిస్తున్నారు.

### ట్రైనీ ఐపీఎస్ ఉదయ్

## కృష్ణారెడ్డి అరెస్ట్



**హైదరాబాద్, జులై 28:** సహచర ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో ని మిర్యాలగూడ వద్ద అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శంకరపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు దర్యాప్తును ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ బదిలీ చేశారు.స్పందించిన రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డినీ చట్ట పరిధిలో ప్రొసీజర్ ప్రకారం విచారిస్తామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో డీసీపీ మాట్లాడుతూ.. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, ఆధారాలు బేస్ చేసుకొని అతడిని విచారిస్తామని చెప్పారు. అరెస్టు చేయాలా? లేక నోటీసులు ఇచ్చి విచారించాలా? అనేది అతడిపై నమోదైన సెక్షన్స్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఉదయ్ కృష్ణారెడ్డిపై కొన్ని అభియోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై పూర్తి సమాచారాన్ని తర్వాత వెల్లడిస్తామని అన్నారు. ఈ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు


## హైడ్రామా



**న్యూఢిల్లీ, జులై 28:** నీట్-యూజీ 2026 ప్రశ్న పత్రం లీక్ వివాదంతో ప్రారంభమైన ఆందో ళనలు, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీశాయి. అయితే మొదట ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కంటే ముందు ఆయనను వేరే శాఖకు మార్చాలని ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ప్రశ్న పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులతో జరిపిన తొలి చర్చల్లో కేంద్రం ధర్మేంద్ర ప్రధాన్ శాఖను మాత్రమే మార్చే ప్రతిపాదనను చేసిందని సమాచారం. అయితే ఆ ప్రతిపాదనను సీజేపీ ప్రతి నిధులు పూర్తిగా తిరస్కరి ంచినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను బీజేపీ ఖండిం చింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, కల్పిత మైనవని పేర్కొంది.ఈ అంశం పై బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర స్పందించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమనే ఇదన్నారు. ప్రధాన్ మంత్రిత్వ శాఖ మారుస్తామన్న ప్రతిపాదనేదీ కేంద్రం చేయలేదని చెప్పారు. ఇవన్నీ నిరాధార కథనాలేనని కొట్టిపారేశారు. కేవలం సంచలనాల కోసం ఇలాంటి అసత్య వార్తలను వ్యాప్తి చేయవద్దని హితవు పలికారు.

# కాలేయాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**-- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్**



**మెదక్, జూలై 28 (సుదీక్ష న్యూస్):** శరీరంలో అత్యంత కీలకమైన అవయవమైన కాలేయాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ప్రజలకు హెపటైటిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. హెపటైటిస్‌ను "సైలెంట్ కిల్లర్"గా పేర్కొన్న ఆయన, వ్యాధి ప్రారంభ దశలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోయినా లోలోపల కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. అలసట, ఆకలి లేకపోవడం, వికారం, కడుపు నొప్పి వంటి స్వల్ప లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కాలేయ సంబంధిత వ్యాధులు, లివర్ క్యాన్సర్ కారణంగా ప్రతి ఏడాది దాదాపు 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. 2030 నాటికి వైరల్ హెపటైటిస్‌ను ప్రజారోగ్య సమస్యల జాబితా నుంచి నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. హెపటైటిస్-ఏ, బీ, సీ, డీ, ఈ అనే ఐదు రకాల వైరస్‌లు కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని వివరించారు. కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం వల్ల హెపటైటిస్-ఏ, ఈ సోకుతాయని, రక్తం, శరీర ద్రవాలు, అసురక్షిత రక్త మార్పిడి, ఒకరు వాడిన సూదులు, ఇంజెక్షన్లు, టూత్ బ్రష్‌లు, షేవింగ్ బ్లేడ్లు వాడడం ద్వారా హెపటైటిస్-బీ, సీ, డీ వ్యాప్తి చెందుతాయని తెలిపారు. హెపటైటిస్-బీ నుంచి రక్షణకు టీకా అత్యంత ప్రభావవంతమైన మార్గమని, ప్రతి శిశువుకు పుట్టిన వెంటనే హెపటైటిస్-బీ వ్యాక్సిన్ వేయించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అన్ని డోసులు పూర్తి చేయాలని సూచించారు. మధుమేహం, ఫ్యాటీ లివర్ సమస్యలు ఉన్నవారు, అధిక బరువు ఉన్నవారు, కుటుంబంలో కాలేయ వ్యాధుల చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు ఉచితంగా హెపటైటిస్ పరీక్షలు, చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయని డా. గణేశ్వర్ తెలిపారు. టీకాలు, ముందస్తు పరీక్షలు, పరిశుభ్రమైన ఆహారం, తాగు నీరు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా హెపటైటిస్‌నుసమర్థవంతంగానివారించవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జూలై 30న హనుమకొండలో ఏబీవీపీ 'స్టూడెంట్ మార్చ్'

**- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు**




**హనుమకొండ, జూలై 28:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 30న హనుమకొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లి"స్టూడెంట్ మార్చ్"లిను విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలహీనపరిస్తే పేద విద్యార్థులకు ఇంజినీరింగ్, మెడిసిన్, లా వంటి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని, దీనివల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక, చదువులు మధ్యలోనే మానివేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలు, అధ్యాపకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనలను అణచివేయడానికి ప్రభుత్వం పోలీసులను వినియోగిస్తోందని ఆరోపిస్తూ, విద్యార్థులపై నమోదు చేస్తున్న కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బాధిత విద్యార్థుల మరణాలు, గురుకుల విద్యార్థుల మరణాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 30న హనుమకొండలో నిర్వహించే స్టూడెంట్ మార్చ్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపిక, వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్, సిద్దు, కృష్ణ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయాలి: దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం:** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌ను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈరోజు వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌కు శాలువా కప్పి అభినం దనలు తెలియజేసిన దేప భాస్కర్ రెడ్డి, బ్రాహ్మణ సంక్షేమ పరి షత్ ఉపాధ్యక్షుడిగా ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహి స్తూ సమాజంలోని నిరుపేద బ్రాహ్మణ కుటుంబాల అభ్యున్నతి, సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పొన్నాడ సుబ్రహ్మ ణ్యం ప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా బ్రాహ్మణ సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం అంకి తభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, నవి, శ్రీమన్నారాయణ, భాస్కర్, రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# SIR కార్యక్రమంపై తహసీల్దార్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**యాచారం :**
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాల మేరకు, కార్యక్రమం అమలు నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు కార్యక్రమం పురోగతిపై మండల తహసీల్దార్ గారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చర్చించారు. కార్యక్రమం అమలులో అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొటే శ్రీశైలం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, తక్కళ్లపల్లి సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి, మండల సూపర్‌వైజర్లు కోరే జగదీశ్ రావు, గొరిగే హరికిషన్, నాయిని శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంబాలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆషాడ బోనాల జాతర సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ ఎస్ఎం, న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి లోని ఏఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వారంతపు అంగడి నీ మార్చొద్దంటూ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన వర్తక సంఘం, గ్రామస్థులు



**కుత్బుల్లాపూర్ :**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వారాంతపు అంగడి (బుధవారం సంత)ను మార్చొద్దంటూ వర్తక సంఘం సభ్యులు,మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజు కి, కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.. వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ వారానికి ఒకసారి జరిగే అంగడి మార్చడం వలన మా వ్యాపారాలు దెబ్బతింటాయని అందరికీ సొంత భవనాలలో షాపులో లేనందున మేము అద్దెకు తీసుకున్న వారికి కిరాయిలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున ఇప్పటికే జిన్నారం మండలం నుండి గుమ్మడిదల మండలం విడిపోయి గ్రామాలలో అంగళ్ళు పెరిగిపోయి జిన్నారంలో వ్యాపారాలు బాగా నడవడం లేదని అంగడిని మార్చడం వల్ల మా వ్యాపారాలు పూర్తిగా నష్టపోతామని వ్యాపారస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ నరేందర్ రెడ్డి స్పందిస్తూ కొద్ది మార్పులతో అంగడిని కొనసాగిస్తామని మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు వెంకటేష్ గౌడ్ నిరంజన్ రెడ్డి ,మార్వాడి సురేందర్, నవీన్ రెడ్డి ,ఫణి భూషణ్ గుప్త,బాలగౌడ్ ,రాజ్ కుమార్, రాజు గౌడ్ ,మొబైల్ చిన్న, హరి సతీష్, శ్రవణ్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ ,బ్రహ్మేందర్ గౌడ్ ,నిఖిల్ పాల్గొన్నారు.

# 296 డివిజన్ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజా సమస్యలపై పర్యటన.



**కుత్బుల్లాపూర్ :**
దుండిగల్ మున్సిపల్ 296 డివిజన్ పరిధిలోని చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పర్యటించారు.. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను కూడా పరిశీలించి, స్థానిక ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు.. ప్రజలకు తగినంత తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎరువ శ్రీకర్ రెడ్డి, తుమ్మ సతీష్ రెడ్డి, జయ సారధి, వాటర్‌మ్యాన్ సుధాకర్ , ఎలక్ట్రీషియన్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# ఎన్యూమరేషన్ ఫారం తిరిగివ్వని ఓటర్లు - హైదరాబాద్‌లో భారీగా ఓట్ల రద్దు!

**హైదరాబాద్:**రాజధాని హైదరాబాద్‌లో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గబోతోందంటే మీరు నమ్ముతారా? కానీ ఇప్పుడు జరిగే వాస్తవం మాత్రం ఇదే. హైదరాబాద్?లో నకిలీ ఓట్లు భారీగా ఉన్నాయి. అదే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా గతంలో ఇక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. దీంతో వారికి సొంత రాష్ట్రంలో సైతం ఓటు ఉంది. ఇలాంటి సమస్యలకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ చెక్? పెట్టేస్తుంది. రెండు రాష్ట్రాల్లో ఓటు ఉంటే 2 ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తున్నారు. కానీ ఓటర్లు తమకు నచ్చిన ఏదైనా ఒక దానిని మాత్రమే ఎంచుకోవాలి.



లేదంటే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తామని ఎన్నికల అధికారులు ముందు నుంచీ చెబుతూనే ఉన్నారు. అవసరమైతే రెండు చోట్ల ఓటు రద్దు కూడా అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ లెక్కన అప్రమత్తమైన ఓటర్లు తమ సొంత రాష్ట్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని ప్రకారం హైదరాబాద్?లో మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు ఎన్యూమరేషన్? ఫారాలు తీసుకుని వెనక్కి ఇవ్వడం లేదు. ఈ కారణంతో గరిష్ఠంగా హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో భారీగా ఓట్లు రద్దు కేటగిరీలో చేరనున్నాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది.పత్రాలు తిరిగివ్వడం లేదు : ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్న వారు చాలా మంది వాటిని తిరిగి బీఎల్వోలకు ఇవ్వట్లేదు. ఆగస్టు 3 వరకు గడువుందని చాలా మంది ఇంకా నిర్లక్ష్యంగా ఉంటున్నారు. అయితే చివరి తేదీన సర్వర్ సమస్యలు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఉదో్యగులు ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌లో వేగం పెంచారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఇవ్వని వారి ఓట్లు కూడా ఏఎస్‌డీ జాబితాలోకి వెళ్తున్నాయనే ఆందోళన ప్రస్తుతం వ్యక్తమవుతోంది. అంబర్‌పేటలో అత్యల్పం : హైదరాబాద్ జిల్లా పరిధిలోని అంబర్‌పేటలో ఎన్యూమరేషన్ పత్రాల డిజిటలీకరణ ఇప్పటికే 50 శాతం పూర్తి అయింది. అయితే రద్దు కేటగిరీ ఓట్లు అంబర్‌పేటలో 3 శాతం, కంటోన్మెంట్‌లో 20 శాతంగా ఉండటం గమనార్హం.బీఎల్‌వోల నిర్లక్ష్యమూ : ఓటరు జాబితా సవరణలో పలు నియోజకవర్గాల్లో అధికారులూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ స్వీకరణ, డిజిటలీకరణలో సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు. దీంతో ఇప్పటి వరకు క్యూర్? పరిధిలోని నియోజకవర్గాల్లో 20 శాతం ఓట్లు ఏఎస్‌డీలోకి వెళ్లాయని, మరో వారం రోజుల్లో 40 శాతానికి మించుతుందని స్థానిక యంత్రాంగం అంచనా వేస్తోంది.ఏఎస్‌డీ జాబితాలోకి : ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగివ్వని వారితో పాటు ఇల్లు మారిన, మృతి చెందిన (ఏఎస్‌డీ), నియోజకవర్గం మారిన, ఓటర్ల వివరాలను జాబితా నుంచి తీసేస్తారు. అందులో ఎలాంటి సందేహం లేదని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జీహెచ్ఎంసీ స్పష్టం చేస్తోంది.హైదరాబాద్ జిల్లాలోఏదైనా అధికారిక ధ్రువీకరణ పత్రం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు కచ్చితంగా రద్దవుతుందనే విషయాన్ని అధికారులు పదే పదే గుర్తుచేస్తున్నారు. ఓటరు నమోదు పత్రాలు నింపేందుకు జీహెచ్?ఎంసీ కేంద్ర కార్యాలయంతో పాటు సర్కిల్ ఆఫీసుల్లో హెల్ప్?లైన్? సెంటర్లు విస్తృతంగా పని చేస్తున్నాయి.

# నేనెక్కడికి పారిపోలేదు.. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి క్లారిటీ




**హైదరాబాద్:** రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. 2 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండగా.. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఉదయ్ కృష్ణారెడ్డి కనిపించడం లేదని వార్తలు వచ్చాయి. పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పరారిలో ఉన్నాడని, ఫోన్ కూడా స్విచాఫ్ వస్తు ఒదన్న వార్తల నేపథ్య ంలో ఉదయ్ కృష్ణారెడ్డి స్పంది ంచాడుతాను ఎక్కడికీ పారిపోలే దని క్లారిటీ ఇచ్చాడు ఉదయ్ కృష్ణారెడ్డి . మా నానమ్మ అనారోగ్యంతో ఉన్నందుకు సొంతూరు ఊళ్లపాలెం వచ్చాను. న్యాయ, పోలీసు వ్యవస్థల మీద నమ్మకంతోనే విచారణకు హాజరవుతున్నా. నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటా. నా శాశ్వత చిరునామా ఊళ్లపాలెంకు ఎటువంటి నోటీసులు రాలేదని స్పష్టం చేశాడు. ఈ వ్యవ హారం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ఎక్కువ మాట్లాడలేనని పేర్కొన్నాడు ఉదయ్ కృష్ణారెడ్డి.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభం



**హనుమకొండ చౌరస్తా, జూలై 28:** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు వరంగల్ ప్రాంతీయ సంచాలకులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, 10౦2 అర్హత కలిగిన విద్యార్థులతో పాటు రెండేళ్ల పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు.డిగ్రీ ప్రవేశాల కోసం ఆధార్ కార్డు, ఫోటో, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైన వారికి), పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రవేశాలకు ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ప్రవేశ నమోదు పూర్తి చేసి, తాము ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రంలో సంబంధిత ధ్రువపత్రాల ను సమర్పించాలని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-0101, ఫోన్ నంబర్లు 040-23680333, 040-23680444, 040-23680555లను సంప్రదించాలని జ్యోతి కోరారు.

# ఆ విషయంలో రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలి:

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు.(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శి ంచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా వందలాది కళాశాలలు కూడా మూసివేతకి సిద్ధంగా ఉన్నాయని ఎంపీ అన్నారు. కాంగ్రెస్‌కు



ముందు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి రుణభార ప్రాజెక్టులలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కుమ్మరించిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కే-కుటుంబం అపారమైన సంపదను కూడబెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జెన్ జెడ్‌కు మద్దతుగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ మొసలి కన్నీళ్లు కార్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో అత్యధిక నిరుద్యోగ రేటు ఉన్న రెండు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని ఎంపీ అన్నారు. దాదాపు 13 ఏళ్లుగా ఉద్యోగాల క్యాలెండర్‌ను నిలిపివేసినందుకు రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలంటూ సెటైర్ విసిరారు. తెలంగాణకు ఇప్పుడు ఆర్థిక క్రమశిక్షణ, స్వచ్ఛమైన పాలన ఉన్న ప్రభుత్వం కావాలన్నారు. అందుకే తెలంగాణ.. బీజేపీకి సిద్ధంగా ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# నిండుకుండలా జూరాల ప్రాజెక్టు - ఎగువ నుంచి నీటి విడుదలతో జలకళ

**గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజె క్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో జూరా లలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. కృష్ణానదిపైనే ఈ ప్రాజెక్టును నిర్మించారు. జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.989 టీఎంసీలకు చేరింది. ఎగువ ప్రాజెక్టుల నుంచి జూరాల జలాశయానికి 29,668 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోందని అధికారులు తెలిపారు. 27,210 వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న ట్లు అధికారులు వెల్లడించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్?ఎస్? మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కర్ణాటకలోని గూడూరు ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలను రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖల మంత్రి వాకిటి శ్రీహరి



సోమవారం ఒక ప్రకటన విడదల చేసి ఖండించారు. కృష్ణా నది జలాలపై మాట్లాడే హక్కు బీఆర్?ఎస్? పార్టీకి లేదని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కర్ణాటకలో డ్యాంలు కట్టినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి నిలదీశారు.బీఆర్?ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోని రైతుల ప్రయోజనాలను గత బీఆర్?ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి వాకిటి శ్రీహరి మండిపడ్డారు. భీమా, కృష్ణా నదుల నీటిని నిల్వ చేసి సాగు, తాగునీరు అందించాలనే ఆలోచన కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్న ఆయన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృష్ణా, భీమా నదులపై బ్యారేజీ-కమ్-బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు వివరాలు సిద్ధం చేశామన్నారు. జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన భూత్పూర్, అంకెనపల్లి, దాదంపల్లి, నేడుగం, అనుగొండ ప్రజల సమస్యలను దశాబ్దకాలంగా పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. ప్రస్తుతం ఆ గ్రామాల అభివృద్ధి, పునరావాసం, భూత్పూర్ డ్యాం విస్తరణ వంటి అంశాలపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. పాలమూరు జిల్లా ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, ప్లకార్డులు పట్టుకుని రాజకీయ డ్రామాలు చేయడం చేస్తే వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వాకిటి పేర్కొన్నారు.సాగర్? ఆయకట్టు రైతుల్లో ఆందో ళన : మరోవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు జలాశయం వైపు ఆశగా ఎదురు చూ స్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం మొత్తం నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 513.10 అడుగులుగా ఉంది. ఇది డెడ్ స్టోరేజ్‌కు దగ్గరలో ఉందని అధికారులు చెబుతున్నారు. సాగర్ జలాశయం మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 136 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టు ఎగువ నుంచి 900 క్యూసెక్కుల నీరు ఇన్?ఫ్లోగా వస్తుంది. హైదరాబాద్ తాగు నీటి కోసం 900 క్యూసెక్కుల నీటిని ఔట్?ఫ్లోగా విడుదల చేస్తున్నారు. ఎల్?నినో ప్రభావంతో సాగర్ ఆయకట్టు రైతులు పంటలకు సాగు నీరు వస్తుందా రాదా? అనే ఆందోళనలో ఉన్నారు. గత ఏడాది జులై మాసం చివరి నాటికి వర్షాలు అధికంగా కురవడంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేశారని గుర్తు చేసుకుంటున్నారు.

# దూరు నుంచి జహీరాబాద్‌కు కొత్త రైల్వే లైన్

**జహీరాబాద్:**తాండూరు సిమెంట్ క్లస్టర్-జహీరాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీని ఏర్పాటుకు కీలక ముందడుగు పడనుంది. ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వే ఇప్పటికే పూర్తయ్యింది. ప్రైవేటు ఏజెన్సీ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేపట్టారు. సర్వే నివేదిక ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే అధికారుల పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ కొత్తలైన్‌తో జహీరాబాద్ వాణిజ్య ముఖచిత్రం కూడా మారనుంది.గేట్ రహిత ప్రయాణం : ఈ రైలు మార్గం అంచనా వ్యయం రూ. 1,350 కోట్ల నుంచి రూ. 1,400 కోట్లుగా సర్వేలో తేల్చారు. ఈ రైల్వే లైన్‌ను సుమారు 70 నుంచి 75 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు లేకుండా భవిష్యత్తులో ఈ మార్గం గుండా రైల్వే క్రాసింగ్ గేట్లు లేకుండా డిజైన్ చేశారు. వాహనాల రాకపోకలు కేవలం అండర్ బ్రిడ్జిలు, ఆర్వోబీల ద్వారానే సాఫీగా సాగేలా ప్రణాళికలు రూపొందించారు.స్టేషన్లు రానున్న ప్రాంతాలివే : ఈ కొత్త లైన్ ద్వారా పలు గ్రామాల్లో రైల్వే స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఎందుకంటే ఇది జహీరాబాద్, తాండూరు ప్రాంతాలను నేరుగా కలపనుంది.



జహీరాబాద్, కోహీర్ మండలాల పరిధిలో శేఖాపూర్, మల్‌చెల్మ, గొడిగార్‌పల్లి, బడంపేటలో స్టేషన్ రానుంది. అలాగే వికారాబాద్ జిల్లాలో బంట్వారం, పెద్దేముల్, ఇందూరు, తట్టేపల్లి, కరణ్‌కోట, మల్కాపూర్, చల్కటూర్?లో రానుంది. అలాగే కర్ణాటకలోని కుంచవరం ప్రాంతాలను సైతం ఈ రైల్వేలైన్‌కు అనుసంధానం చేయనున్నారు.సరుకు రవాణాకు ఊతంగా : జహీరాబాద్ నుంచి తాండూరుకు రైలులో వెళ్లాలంటే ఇప్పుడు వికారాబాద్? మీదుగా వెళ్తున్నారు. దాదాపు 104 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అంటే సుమారు 3 గంటల సమయం పడుతోంది. ఈ కొత్త లైన్? రాకతో ప్రయాణ సమయం ఏకంగా గంటన్నర దాకా ఆదా కానుంది. ఒకవేళ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే రెండు రాష్ట్రాలు, రెండు జిల్లాల సరిహద్దులు దాటుతూ వెళ్తున్నారు. ఈ రైల్వే లైన్‌తో ఆ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి.

# సాగర్ నీటితో చెరువులు నింపాలి



**అనంతగిరి, జూలై 28 :** సాగర్ నీరు ఖమ్మం జిల్లాకు తరలిపోతున్నా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చోద్యం చూస్తున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు ధ్యేయంగా స్వరాష్ట్ర సాధన జరిగిందని, సొంత రాష్ట్రంలో కూడా జిల్లాకు మొండి చేయి చూపి పాలేరుకు జలాలు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ దంపతులకు రైతుల గోస కనిపించడం లేదన్నారు. గతంలో కూడా జిల్లాలోని కాల్వ తూములను సీజ్ చేసి ఖమ్మం జిల్లాలకు నీటిని తరలించుకుపోయారని, తర్వాత వరద నీటితో తూముల్లో నీరు పారక కాల్వలకు గండ్లు, చెరువులు తెగిపోయి గ్రామాలు ముంపునకు గురైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# మా దగ్గర తీసుకున్న కమీషన్ ఇచ్చేయండి

**హైదరాబాద్:**ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించిన అధి కారులకు ఇప్పుడు కాంట్రాక్టర్లు ఝలక్ ఇస్తున్నారు. అవినీతి జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అడ్డదారిలో వెళ్లిన ప్రజా ధనాన్ని రికవరీ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. అయితే రెండో బిల్లులో తీసుకున్న 10 శాతం కమీషన్ డబ్బును అధికారులూ తిరిగివ్వాలని కాంట్రా క్టర్లు పట్టుబడుతున్నారు. అలాగే జీహెచ్ఎంసీ అడుగుతున్న వడ్డీ డబ్బును చెల్లించలేమని




చెబుతున్నారు.బల్దియా చరిత్రలో మొదటిసారి : కమీషన్, వడ్డీ డబ్బుతో కాంట్రాక్టర్లు రికవరీ ప్రక్రియపై మెలిక పెట్టడంతో శాఖాపరమైన చర్యల పేరుతో ఫైనాన్స్ విభాగం 78 మంది లైసెన్సులను హోల్డ్?లో పెట్టింది. ఆయా కాంట్రాక్టర్లకు ఇకపై జీహెచ్ఎంసీ ద్వారా బిల్లుల చెల్లింపు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంది. జీహెచ్?ఎంసీ చరిత్రలో ఇంత మంది కాంట్రాక్టర్లపై ఒకేసారి చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కమిషనర్ లేఖలతో : అనారోగ్యం, తమ పిల్లల వివాహం, ఇతరత్రా అత్యవసర కారణాలు చూపుతూ తమకు వెంటనే బిల్లులు చెల్లించాలని అభ్యర్థిస్తూ కొందరు గుత్తేదారులు జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్??కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. దీంతో కొన్నింటిని కమిషనర్ పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో ఆయా గుత్తేదారులకే రెండుసార్లు వర్క్? బిల్లుల చెల్లింపు జరిగింది. దీనికి కారణం కంప్యూటర్ ఆపరేటర్ చేతివాటమేనని తెలుస్తోంది.ఏళ్లకు ఏళ్లుగా ఫైనాన్స్ విభాగంలో పని చేస్తోన్న పొరుగు సేవల సిబ్బంది కమిషనర్ సిఫార్సును సొమ్ము చేసుకున్నాడు. కమిషనర్ సిఫార్సు లేఖ ఆయా కాంట్రాక్టర్ల బిల్లులను వరుస క్రమంలోనూ కొనసాగించారు.

# సీనియర్ సినీ నటి పావలా శ్యామల కన్నుమూత





ప్రముఖ సినీ నటి, క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి దాటాక తీవ్రమైన గుండెపోటు రావడంతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆమె భౌతికకాయాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రయాణంలో పావలా శ్యామల 250కి పైగా చిత్రాలలో నటించారు. 1985లో వచ్చిన 'బాబాయ్ అబ్బాయ్' చిత్రంతో వెండితెరకు పరిచయమైనప్పటికీ, కె. విశ్వనాథ్ దర్శకత్వంలోని 'స్వర్ణకమలం' సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత 'ఖడ్గం', 'ఆంధ్రావాలా', 'అతడు', 'గోలీమార్' వంటి అనేక విజయవంతమైన చిత్రాల్లో తనదైన సహజ నటనతో, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించారు.

ఏపీలోని గుంటూరు జిల్లా అమరావతిలో 1951లో జన్మించిన శ్యామల అసలు పేరు నేతి శ్యామల. నటనపై ఆసక్తితో తొలుత రంగస్థల నటిగా, రేడియో ఆర్టిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించారు. ఆమె నటించిన 'పావలా' అనే నాటకం విశేష ప్రజాదరణ పొందడంతో అదే ఆమె ఇంటిపేరుగా స్థిరపడిపోయింది. తన అమాయకత్వంతో కూడిన నటనతో తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. ఆమె మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో

# రామ్ చరణ్ కి సర్జరీ సక్సెస్..

## వైద్య బృందంతో ఆకట్టుకుంటున్న స్పెషల్ ఫోటో!




ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ ఇటీవల నటించిన రూరల్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీ పెద్ది. బాలీవుడ్ బ్యూటీ జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించింది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రూ.400 కోట్ల క్లబ్లో చేరి సంచలన విజయం అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చేతి మణికట్టు వద్ద గాయమైంది. అయితే ఆ గాయం కారణంగా సినిమా షూటింగ్ నిలిపివేయకుండా ప్రమోషన్స్ లో కూడా పాల్గొని సినిమా పట్ల తనకున్న నిబద్ధతను నిరూపించుకున్నారు. ప్రస్తుతం విరామం దొరకడంతో తన భార్య ఉపాసన , తల్లిదండ్రులు మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెలతో కలిసి కోయంబత్తూర్ కి బయలుదేరిన రామ్ చరణ్ గంగా హాస్పిటల్ లో ప్రముఖ వైద్య బృందం సమక్షంలో సర్జరీ చేయించుకున్నారు. కొత్తసినిమాలు ఈ మేరకు సర్జరీ విజయవంతం అయింది. ఈ విషయాన్ని పెద్ది మూవీ మేకర్స్ అధికారికంగా దిగ్గజ వైద్య నిపుణులతో రామ్ చరణ్ కలిసి దిగిన ఫోటోని ప్రత్యేకంగా పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "పెద్ది సినిమా షూటింగ్ సమయంలో రాంచరణ్ గాయపడినప్పటికీ నొప్పిని భరిస్తూ కీలకమైన సన్నివేశాల షూటింగ్ ను పూర్తి చేశారు. ఆయన వృత్తిపట్ల చూపిన అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం" అని వృద్ధి సినిమాస్ కూడా పేర్కొంది. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని చిత్ర బృందం ఆకాంక్షించింది. ఈ మేరకు పంచుకున్న ఫోటోలో రామ్ చరణ్ తో పాటు చేతి మణికట్టు వైద్య నిపుణులు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ ఆర్తోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్ రాజశేఖరన్, అంతర్జాతీయంగా పేరుపొందిన యూఎస్ మియామీకి చెందిన మణికట్టు స్పెషలిస్ట్ డాక్టర్ అలెంజాడ్రో బాడియా, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్ లు.. సర్జరీ అనంతరం బెడ్ పై ఉన్న రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. నిపుణుల సమక్షంలో ఆయనకు సర్జరీ దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ.. వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇటు రాంచరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# స్టన్నింగ్ మేకోవర్ : అగ్గి రాజేసిన రాశీ ఖన్నా లేటెస్ట్ ఫోటోషూట్



టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన నటన – గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రాశీ ఖన్నా. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ అందాల భామ... తన లేటెస్ట్ ఫొటోషూట్‌లతో అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా రాశీ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన బ్లాక్ అండ్ బోల్డ్ లుక్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తుల్లో రాశీ ఖన్నా ఒలికించిన సొగసులు అభిమానులను, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రత్యేకమైన ఫొటోషూట్ కోసం ఈ దిల్లీ బ్యూటీ ధరించిన అవుట్‌ఫిట్... మేకప్ తన అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఫర్ యువర్ రిఫరెన్స్! అనే క్యాప్షన్‌తో పాటు తన స్టైలిస్ట్ శీఫా జే గిలానీ, మేకప్, హెయిర్ అండ్ ఫొటోగ్రఫీ టీమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ –టేక్స్ ఏ విలేజ్–అని పోస్ట్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా రాశీ ఇచ్చిన ఫోజులు, స్టైలింగ్ న భూతో నభవిష్యతి అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందాల రాశీఖన్నా అభిమానులు, నెటిజన్లు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో రీ–పోస్ట్‌లు చేస్తున్నారు. –నలుపు రంగు ఇంత అందంగా ఎప్పుడూ లేదు–, –బాలీవుడ్, టాలీవుడ్‌లలో ఒక కొత్త సంచలనం–,–10 అవుట్ ఆఫ్ 10– అంటూ నెటిజన్లు కామెంట్ల సెక్షన్‌లో హార్ట్, ఫైర్ ఎమోజీలతో రాశీ గ్లామర్‌ను ఆకాశానికెత్తేస్తున్నారు. గత కొన్ని రోజులుగా విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తన యాక్టింగ్ స్కిల్స్‌తో మెప్పిస్తున్న రాశీ ఖన్నా, ఇలాంటి ఫ్యాషన్ షూట్స్‌తో తన గ్లామర్ కోణాన్ని కూడా ఆవిష్కరిస్తోంది. ట్రెండ్‌కు తగ్గట్లుగా పర్ఫెక్ట్ ఫ్యాషన్ సెన్స్‌తో కనిపిస్తూ కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. ముఖ్యంగా యువతలోఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ ఈ ఫొటోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.

# 'అబ్జెక్షన్ మై లార్డ్'ను చిరంజీవి మెచ్చుకున్నారు... చాలా హ్యాపీ!: శ్రీకాంత్



"మా 'అబ్జెక్షన్ మై లార్డ్' సిరీస్‌ను చూసి మెగాస్టార్ చిరంజీవిగారు చాలా బాగుందని మెచ్చుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది" అని ప్రముఖ నటుడు శ్రీకాంత్ అన్నారు. జీ5 ఓటీటీ వేదికగా రానున్న ఈ ఒరిజినల్ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని పంచుకున్నారు. శ్రీకాంత్, అనన్య శర్మ, ముఖేష్ రిషి, స్నేహాల్, సమీర్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ సిరీస్‌కు 'నోటరీ పరశురాం' అనేది ట్యాగ్‌లైన్. 7 ఎపిసోడ్ల ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ జూలై 31 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్‌కుమార్ ఆకెళ్ల నిర్మించగా, సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, "జీ5తో నాకు మంచి అనుబంధం ఉంది. వారితో ఇది నా మూడో వెబ్ సిరీస్. సినిమాల కన్నా సిరీస్‌లకు ఎక్కువ కష్టపడాలి, కానీ చాలా ఎంజాయ్ చేస్తూ పనిచేశాను. ఇందులో నాకు మంచి పాత్ర దొరికింది. దర్శకుడు సంతోష్ చాలా క్లారిటీతో ఈ సిరీస్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. నిర్మాత రాజ్ కుమార్ ఎక్కడా రాజీ పడకుండా సపోర్ట్ చేశారు. సిరీస్ అవుట్‌పుట్ చూశాక మేమంతా ఫిదా అయ్యాం. ముఖేష్ రిషి గారు కేవలం నటుడే కాదు, స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి. ఈ సిరీస్ కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. చిరంజీవి గారు కూడా చూసి బాగుందని చెప్పడంతో మా కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కినట్లయింది" అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నటుడు ముఖేష్ రిషి మాట్లాడుతూ, "ఈ సిరీస్ కోసం శ్రీకాంత్ గారు రోజుకు 18 గంటలు పనిచేశారు. ఆయన డెడికేషన్ అమోఘం. జూలై 31న కుటుంబంతో కలిసి ఈ సిరీస్‌ను చూడండి" అని కోరారు. మరో నటుడు సమీర్ మాట్లాడుతూ, "ఇది వెబ్ సిరీస్ కాదు, ఒక వెబ్ ఫిలిం. శ్రీకాంత్ లాంటి ప్రొడ్యూసర్స్ హీరో లేకపోతే ఇది పూర్తయ్యేది కాదు. ఆయన ఒక డైరెక్టర్స్ యాక్టర్. జూలై 31న ప్రేక్షకులు ఒక విజువల్ ఫీస్ట్ చూడబోతున్నారు" అని అన్నారు. దర్శకుడు సంతోష్ అయ్యప్పన్ మాట్లాడుతూ, "ఈ సిరీస్ షూటింగ్‌ను కేవలం 19 రోజుల్లో పూర్తి చేశాం. శ్రీకాంత్ గారు, ముఖేష్ రిషి గారు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారం వల్లే ఇది సాధ్యమైంది. నిర్మాత రాజ్ కుమార్, జీ5 టీమ్ ఇచ్చిన స్వేచ్ఛతోనే ఇంత వేగంగా, నాణ్యంగా సిరీస్‌ను పూర్తి చేయగలిగాం" అని తెలిపారు.

# ఓటీటీలోకి వస్తున్న సత్యదేవ్ 'రావు బహదూర్'..




టాలీవుడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో, ప్రశాంత్ కుమార్ డి దర్శకత్వంలో తెరకెక్కిన పీరియడ్ సోషల్ డ్రామా 'రావు బహదూర్' డిజిటల్ విడుదల తేదీ ఖరారైంది. సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో జులై 31 నుంచి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబుకు చెందిన జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కింది.

థియేటర్లలో విడుదలైన సమయంలో ఈ సినిమా వైవిధ్యమైన కథాంశం, సత్యదేవ్ బలమైన నటన, సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి స్పందనను సొంతం చేసుకుంది. సత్యదేవ్ ప్రదర్శించిన నటన, దర్శకుడు మలిచిన ఉత్కంఠభరితమైన కథనం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఓటీటీలోకి వస్తుండటంతో ఈ సినిమా మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ కోబోతోంది.



# 'ఆదర్శ కుటుంబం'లో నివేదా పేతురాజ్.. స్పెషల్ గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చిన మేకర్స్

విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

మొదట నివేదా పేతురాజ్ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలకు చెక్ పెడుతూ మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టం చేశారు. వీడియోలో వెంకటేశ్ సరదా డైలాగ్‌లతో ఆకట్టుకోగా, నివేదా చిరునవ్వుతో ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. గ్లింప్స్‌లో వెంకటేశ్ ఇంటి నుంచి కోపంగా బయటకు వచ్చి, నేటి మహిళలపై సరదాగా వ్యాఖ్యలు చేస్తారు. అదే సమయంలో ఎదురుగా నివేదా పేతురాజ్ నవ్వుతూ కనిపించడంతో, "ఆడది అంటే ఇలా నవ్వాలి" అంటూ తన భార్య గురించి వెంకటేశ్ చెప్పే కామెడీ డైలాగ్ నవ్వులు పూయిస్తుంది. చివర్లో కమెడియన్ సత్య వచ్చి "ఊరుకో నాయనా.. ఇది మన ఆదర్శ కుటుంబం" అని చెప్పడంతో వీడియో ముగుస్తుంది. ఈ చిత్రంలో శ్రీనిధి స్వర్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌ను బట్టి చూస్తే నివేదా పేతురాజ్ పాత్రకు కూడా కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ కెరీర్‌లో ఇది 77వ చిత్రం కాగా, నారా రోహిత్ మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.




# అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమైన అల్లు అర్జున్.. ఫ్యాన్స్ కు కీలక సూచన!

నెట్టింట సాగే దుష్ప్రచారాలకు దూరంగా ఉండాలని అభిమానులకు బన్నీ హితవు

పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లో తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యూసుఫ్‌గూడలోని శౌర్య భవన్‌లో 'అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్'ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బన్నీ... సోషల్ మీడియాలో వ్యక్తమయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై పరోక్షంగా స్పందించారు. నెట్టింట సాగే దుష్ప్రచారాలను, వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని అభిమానులకు హితవు పలికారు. సానుకూల ధోరణితో ముందుకెళుతూ, తమ సమయాన్ని, శక్తిని మంచి కార్యాలకే వినియోగించాలని పిలుపునిచ్చారు. అభిమానులు చూపుతున్న అమితమైన ఆప్యాయతకు బన్నీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. నెగెటివిటీకి దూరంగా ఉండాలని అల్లు అర్జున్ ఇచ్చిన సందేశానికి సోషల్ మీడియాలోనూ ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సమావేశంతో అభిమానులకు, ఐకాన్ స్టార్‌కు మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది.